# ప్రేమకథ

-గురజాడ శోభాపేరిందేవి

"ట్రింగ్ ట్రింగ్!" ఆగకుండా మోగుతోంది ఫోను.

షవర్ క్రింద నిలబడి జలక్రీడలాడుతున్న రతి విసుగ్గా షవర్ ఆఫ్ చేసింది.

టవల్‌ని అస్తవ్యస్తంగా చుట్టుకుని టెలిఫోన్ తీయడానికి ముందుగదిలోకి పరుగెత్తింది.

ఆమె వెళ్లేసరికి ఫోను మోత ఆగింది.

రతికి విసుగొచ్చింది. ఇందాకటి నుండి ఇదే తంతు!

చంటి పిల్లాడు గుక్క పట్టి ఏడ్చినట్లు ఫోను మ్రోగుతోంది. తీరా దగ్గరికెళ్లేసరికి తల్లిని చూడగానే టక్కున ఏడుపు ఆపిన పాపాయిలాగా ఆగిపోతోంది.

చికాకుగా అనుకుంటూ యథాలాపంగా ఎదురుగా అందంగా అమర్చిన అద్దం వైపుకు తిరిగింది. ఎంతో కళాత్మకంగా ఉన్న ఆ అద్దం ఆ గది బంధాలను చూపుతూ రతిని బంధించింది.

తెల్లటి టర్కి టవల్లో తెల్ల కలువ లాగా మెరిసి పోతోంది ఆమె ప్రతిబింబం. ఆమె అందాలు తీయని అద్దంలో చూసుకోవాలని తహ తహ లాడుతున్నట్లుగా



టవల్ లోంచి పైకి తొంగి చూస్తున్నాయి. అరటి బోదెల్లాంటి కాళ్లు, లేలేత పాదాలా దాకా ప్రతీ భాగం పిచ్చెక్కించేవిగా ఉన్నాయి.

'అమ్మో తనని ఎవ్వరూ చూడడం లేదు కదా!' చుట్టూ చూసింది.

మళ్లీ మ్రోగింది ఫోను.

''హలో!'' విసుగ్గా ఫోనెత్తి పలికింది.

''హాయ్ రతీ!''

''ఎవరు... ఎవరు మాట్లాడుతున్నారు?''

''గుర్తు పట్టలేదా?''

''ఎందుకు గుర్తు పట్టలేదు! నిద్రలో లేపి అడిగినా గొంతు మన్మథ్‌దని టక్కున చెప్తాను.''

''థాంక్యూ రతీ ఏం చేస్తున్నావ్?''

''నిజంగా చెప్పనా?''

''నూటికి నూరు పాళ్ల నిజమే నాకు కావాలి''

''అయితే విను! నా అంద చందాలను అద్దంలో చూసుకుంటున్నాను.''

''అంత అందంగా వున్నావా?''

''యస్! నా ఒంపుల్లో జలపాతం ఉంది. నా సొంపుల్లో ఖజరహో శిల్ప సొగసుంది. నా మేనిలో మేలిమి బంగారం ఉంది.''

''అయితే నేనా బంగారాన్ని భద్రంగా హృదయంలో దాచేసుకోవాలన్నమాట. లేకపోతే ఎవరైనా దోచుకుపోతారు.''

''అవును! వెంటనే వచ్చెయి. మా ఆయన ఊర్లో లేరు. రేపటి దాకా రారు. ఇదే మంచి సమయం!''

''మా ఆవిడని కూడా పుట్టింటికి పంపించేసాను.''

''మంచి పని చేశావు! ఆవిడతో నువ్వేం సుఖపడటం లేదన్నవ్‌గా!''

''అవును రతీ!''

''పెళ్లై పదేళ్లయినా ఆవిడకి ఇంకా సిగ్గే!''

పిల్లలున్నారంటుంది. పగలు వీలు పడదంటుంది. పని మనిషి వచ్చే వేళైందంటుంది. పాలవాడు వచ్చేవేళైంది అంటూ మురిపాలు పంచుకునే వేళలో కోడికంటే ముందే లేచి కూర్చుంటుంది. బాగా ముస్తాబవ్వమంటే ఎవరైనా చూస్తే ఏమైనా అనుకుంటారంటుంది. హెయిర్ స్టయిల్ మార్చు మన్నా ససేమిరా అంటుంది. అదే నువ్వయితే శృంగార దేవతవి. నన్ను శృంగార సామ్రాజ్యానికి చక్రవర్తిని చేసి ఏలుకుంటావు.''

''మా ఆయనా అంతే! పూలైతే తేరు కానీ ప్రతి రోజూ.

పక్కనుండాలంటారు. అదంతా యాంత్రికం! గడగడా మంచి నీళ్లు త్రాగేసినట్లు చకచకా పని పూర్తి చేసుకుని వెళ్లిపోయినట్లో చేస్తారు. బాగా ముస్తాబు కమ్మంటారు. కానీ దానికోసం ఏమైనా కొంటే కదా! రోజంతా దేనికో ఓ దానికి తిడుతూనే ఉంటారు! ఇంక

## అబ్బ! ఎంతమంచి వారో!

'ప్రేమించుకుందాం రా' సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైన బాలీవుడ్ భామ అంజలా ఝవేరీ తన హీరోలను పొగడ్తలతో ముంచెత్తుతోంది. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అందాలను చూపిస్తూ స్వామికార్యం, స్వకార్యం కావిస్తున్న ఈ భామ తాను ఇప్పటి వరకూ కలిసి నటించిన హీరో లంతా ఎంతో మంచివారని చెబుతోంది. ఆ హీరోలతో తనకెలాంటి ఇబ్బందీ లేదని వారంతా చక్కగా ప్రవరిస్తున్నారనీ అంటోంది.

మూడ్ వస్తే కదా! పగలంతా సాధించి రాత్రికి శృంగారానికి సై అనడానికి ఎలా వీలు పడుతుంది చెప్పు! నువ్వైతే పూలమీద పడుకోబెడ్తావు. పెదవుల నిండా ప్రేమ మధువును నింపుకుని వస్తావు. నీతో గడిపిన ప్రతీ నిముషం ఓ కమ్మటి జ్ఞాపకంలాగా గుర్తుండిపోయేలాగ చేస్తావు. అందుకే ఆ!... అందుకే!''

''ఐ లవ్ యూ డార్లింగ్! ఐ నీడ్ యూ సోమచ్!''

''థాంక్యూ డియర్ ప్రేమని నాతో తీసుకు వస్తున్నాను. నీ హృదయపు లోగిలి తెరిచి పట్టుకో!''

రతి ఫోన్ పెట్టేసింది.

మరోసారి ఒళ్లంతా రుద్దుకుని స్నానం చేసింది. పెర్ఫ్యూమ్ స్ప్రే చేసుకొని నెగ్లిజీలాంటి నైటీని తొడుక్కుని ఎదురుచూడసాగింది.

మన్మథ్ వచ్చాడు.

రతి భర్తలాగ వస్తూనే మీదపడి భల్లూకం లాగా పని పూర్తి చేయలేదు. ప్రేమ పలుకులు పలికాడు. ఆమె అందాలను ఏదీ వదలకుండా మెచ్చుకున్నాడు.

రతి మత్తుగా నవ్వి మెత్తగా అతని దరికి చేరింది. అతని భార్యలాగ మీకే చేతవుతుంది? వస్తువులు కొనడం పక్కింటాయనకైతేనా అంటూ ఒంటి వేడిమీద ఐస్ వాటర్ పోసెయ్యలేదు.

అతని మగతనాన్ని మెచ్చుకుంది.

అతను ఆలస్యంగా వచ్చాడని అడుగు దూరంలో ఉంచలేదు. తన కోసమే వచ్చాడన్న సంతోషంతో అల్లుకుపోయింది.

సిగ్గు మొహమాటం, పిల్లలు, సమాజం అనే సరిహద్దులను చెరిపేసి ప్రేమ పక్షులైపోయారు వాళ్లు!

★★★

ఏమండీ!

''.....''

''మిమ్మల్నే''

''ఊ!''

పాలవాడు వచ్చే వేళైంది.

అయితే!

''ఇంక వదలండీ!''



వస్తే రానీవోయ్! తలుపు తీయకపోతే వవాడే అరిచరిచి పోతాడు.

అప్పుడు మీరే కాఫీ గొంతులో పడలేదని గోల చేస్తారు.

ప్రొద్దున్నే సాధింపులు మొదలెట్టావా?''

''మొదలు పెట్టింది నేనా! మీరా?''

''......!?''

''......!?''

మాటా మాటా పెరిగింది.

విసుగ్గా ఇద్దరూ పక్క దిగడం జరిగింది.

రాత్రి మన్మథ్ అవతారం ఎత్తిన సుబ్బారావు! సగము మనిషి మారిపోయాడు.

సుబ్బలక్ష్మి కూడా రతిని రాత్రి పూర్తవుతూనే వెళ్లగొట్టింది.

నెలకోసారి ఇద్దరూ భార్యా భర్తల రూపాలు తొలగించుకొని ప్రేయసీ ప్రియులవుతూ ఉంటారు.

ఆ ఒక్కరోజు ప్రేమ పంట పండించుకుంటారు. తీరని కోర్కెలు ఆ రోజుకి తీర్చుకుంటారు.

అసలు సిసలు ప్రేయసీ ప్రియుల్లాగే ప్రవర్తిస్తారు. పిల్లల్ని అమ్మమ్మ ఇంటికి పంపేస్తారు. తాము అమ్మా నాన్నలమని మర్చిపోతారు. అబ్బాయి. అమ్మాయిలుగా మారిపోతారు. ప్రతీ నెలా తలో రకం పేర్లు పెట్టుకుని ప్రేమ కథ అల్లుకుంటారు. ఆ కథకి మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నటనా అంతా వాళ్లే చేస్తారు.

అందుకే ఆ ప్రేమ మిగతా నెలంతా మధుర జ్ఞాపకమై వారి సగటు సంసార జీవితానికి కొత్త సంగతులు వేస్తూ మధుర సంగీతం పాడిస్తోంది.